https://trinetnews.com/

# ట్రై నెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

98497 67747 | 9494184136

10 AM TO 1 PM

సంపుటి: 01 / సంచిక:22 / పేజీలు :02 / వేల:2/రూ / ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు / సోమవారం, సెప్టెంబర్ 07,2026



## ఎన్నికల ముందు అభయహస్తం..


### ఎన్నికల తర్వాత భస్మాసుర అస్త్రం..

# కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులైనా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లి సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి నిరసన తెలిపారు. హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం వెయ్యి రోజుల పాలన నిష్ఫలం అంటూ నినాదాలు చేశారు.స్థానిక సేవలను పొందండి

ట్రై నెట్ న్యూస్,సెప్టెంబరు07

ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ.. అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. సబ్బండ వర్గాలను మోసం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని 420 హామీలు ఇచ్చారని, బాండ్ పేపర్లపై రాసి ఇచ్చారని గుర్తు చేశారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు.అందుకే అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని కేసీఆర్ దిశానిర్దేశం చేశారని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని రకాలుగా తమ పార్టీని అవమానించినా.. ప్రజల కోసం హామీల అమలును ప్రశ్నించాలని కేసీఆర్ సూచించారని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కుట్రలు కొత్తేమీ కాదని.. గతంలో ఎన్నో చూశామని అన్నారు."రాష్ట్రంలోని ప్రజలందరి తరపున కాంగ్రెస్‌కు ఈ సమావేశాల్లో పలు ప్రశ్నలు అడుగుతాం. ఎందుకు హామీల అమలు కాలేదు? ఏమైంది? అని వారందరి తరపున అడుగుతాం" అని కేటీఆర్ అన్నారు. 97 జీవోను రియల్ ఎస్టేట్ కోసం తీసుకొచ్చారని కేటీఆర్ ఆరోపించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందని విమర్శించారు. రూ.18 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎందుకు పేరుకు పోయాయని ప్రశ్నిస్తామన్నారు. ఎన్నికల ముందు "అభయహస్తం"గా ఉన్న కాంగ్రెస్.. ఎన్నికల తర్వాత "భస్మాసుర హస్తం"గా మారిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర రైతుల తరపున రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని చెప్పారు. సింగరేణి కార్మికులు, ఆటో డ్రైవర్ల తరపున కూడా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. అసెంబ్లీ సమావేశాలను నెల రోజుల పాటు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై కూలంకషంగా చర్చ జరగాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్‌వాడీలు, సర్వేయర్ల సమస్యలపైనా చర్చించాలని అన్నారు. 22ఏ ద్వారా ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టిన ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిషేధిస్తారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి, మంత్రుల బంధువులకు అక్రమంగా భూ కేటాయింపులు చేస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్‌ను ఎన్ని అవమానాలు చేసినా రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ వేదికగా ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు.





## నల్ల టీ షర్టులతో బీఆర్ఎస్ నాయకులు నిరసన

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7;

తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డగించడంతో ఉద్రిక్తత చోటుచేసుకొంది. నల్లని టీషర్టులతో నినాదాలు చేసుకొంటూ వచ్చిన బీఆర్ఎస్ నాయకులను అలా రావద్దని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల అభ్యంతరంతో టీషర్టులు విప్పి బనియన్లతో హరీష్ రావు , ఎమ్మెల్యేలు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అసెంబ్లీ ప్రవేశద్వారం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తంచేశారు. హరీష్ రావు తో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని కూడా పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు.

## ఆత్మకూరు(ఎం) ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా కూరెళ్ల మత్స్యగిరి

ట్రై నెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన కూరెళ్ళ మత్స్యగిరికి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్వీ మండల నాయకులు కూరెళ్ల మణికుమార్.



## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తికరెడ్డి హౌస్ అరెస్ట్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్07

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తికరెడ్డిని తార్నాక లోని ఆమె నివాసం లో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఇందిరాపార్కు వద్ద నిరసన కార్యక్రమానికి అనుమతి కోరినా పోలీసులు అనుమతి నిరాకరించారని కార్తికరెడ్డి తెలిపారు. బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో చాలా వరకు అమలు కాలేదని ఆరోపించారు.ప్రభుత్వం 1,000 రోజుల పాలన పేరుతో కోట్లాది రూపాయలు ప్రచార కార్యక్రమాలకు ఖర్చు చేస్తూ గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. మరోవైపు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు చెల్లించకుండా వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు.రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ఆమె ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని, హామీలను అమలు చేయలేకపోతే విద్యాశాఖ బాధ్యత వహిస్తున్న వారు పదవికి రాజీనామా చేయాలని కార్తికరెడ్డి డిమాండ్ చేశారు.



## మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం



స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు

వీడియో ఫుటేజ్‌లను పరిశీలించిన రేవంత్ రెడ్డి

తాతా మధును బర్తరఫ్ చేయాలన్న కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు

ట్రై నెట్ న్యూస్,సెప్టెంబరు07

అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీయడం, ఇదే సమయంలో స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల దరిమిలా తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, కీలక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అత్యవసరంగా భేటీ అయ్యారు. ఆందోళనల సమయంలో స్పీకర్‌ను, పోలీసు యంత్రాంగాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడిన వీడియో ఫుటేజ్‌లను సీఎం స్వయంగా పరిశీలించి, అధికారులను ఆరా తీశారు. శాసనసభ స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత పట్ల అహంకారపూరితంగా వ్యవహరిస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు ఇందుకు బాధ్యులైన బీఆర్ఎస్ సభ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. సీఎంతో భేటీ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన దళిత ఎమ్మెల్యేలు... బీఆర్ఎస్‌కు దళితులంటే ఆదినుంచీ చిన్నచూపేనని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళిత స్పీకర్‌ను అవమానించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని... సభ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తాతా మధు చేసిన వ్యాఖ్యల వీడియోను సీఎం కార్యాలయం విడుదల చేసింది.

## సెక్షన్ 22ఏ నిషేధిత జాబితాపై బీజేపీ వాయిదా తీర్మానం

ట్రై నెట్ న్యూస్,సెప్టెంబరు07

తెలంగాణ ప్రజల భూములు, ఇండ్లను సెక్షన్ 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడంపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని బీజేపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ మేరకు ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్ బాబు, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి వాయిదా తీర్మానం అందజేశారు.ప్రజల భూములు, ఇండ్లను నిషేధిత జాబితాలో చేర్చడంతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలని బీజేపీ ఎమ్మెల్యేలు కోరారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.మరోవైపు అసెంబ్లీలో అధికార కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ అస్త్రశస్త్రాలతో సిద్ధమవుతుండగా.. ప్రతిపక్షం దాడిని డైవర్షన్ రాజకీయంతో ఎదురొనేందుకు అధికారపక్షం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నది. కాంగ్రెస్ 'వెయ్యి రోజుల వైఫల్యాల'పై బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ బుల్లెట్లు ఎక్కుపెట్టనుండగా 22ఏ నిషేధిత భూముల వివాదం, సాగునీటి ప్రాజెక్టులు, పాలిటెక్నిక్, విద్యార్థుల సమస్యల అస్త్రాలను సంధించేందుకు బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్‌రావు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సంక్షేమ పథకాల బకాయిలు.. ఇలా ఒకో అంశాన్ని తీసుకొని ప్రభుత్వాన్ని సభలో నిలదీసేందుకు గులాబీ పార్టీ స్క్రిప్ట్ రెడీ చేసుకుంటున్నట్టు సమాచారం.



# అసెంబ్లీలో రచ్చ..

## బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం



22-ఏపై చర్చకు బీజేసీప సభ్యుల పట్టు

భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు

బీఆర్ఎస్ తో బీజేపీ కుమ్మక్కయిందన్న కోమటిరెడ్డి

ట్రై నెట్ న్యూస్,సెప్టెంబరు07

తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన వెంటనే సభలో బీజేపీ సభ్యుల గందరగోళంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించగానే, బీజేపీ ఎమ్మెల్యేలు 22-ఏ నిషిద్ధ భూముల అంశంపై తక్షణమే చర్చ చేపట్టాలని పట్టుబడుతూ ప్లకార్డులతో సభాప్రాంగణంలోకి దూసుకెళ్లారు. స్పీకర్ కల్పించుకుని... బీఏసీ సమావేశంలో చర్చించి 22-ఏపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయినప్పటికీ బీజేపీ సభ్యులు తగ్గలేదు. భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలంటూ బీజేపీ సభ్యులు నినాదాలతో హోరెత్తించారు.మరోవైపు, బీజేపీ సభ్యుల తీరుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సభలో ఏ అంశంపైనైనా సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే, బీజేపీ నాయకులకు మాత్రం అన్నింట్లో రాజకీయాలే కావాలి" అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. లక్ష కోట్ల మేర భారీ అవినీతి జరిగిందని, దానిపై సీబీఐ విచారణ జరిపించాలని ఏడాది క్రితం లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌తో లోపాయికారీగా కుమ్మక్కై విచారణ జరగకుండా బీజేపీ అడ్డుపడుతోందని సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం అవినీతి బయటకు రాకుండా స్వయంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలే అడ్డుపడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు.మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సభకు బీజేపీ సభ్యులు సహకరించాలని విన్నవించారు.

# స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు..

# తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్



**స్పీకర్ ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు**

**కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ను కోరిని కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు**

**ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్న సీతక్క**

ట్రై నెట్ న్యూస్,సెప్టెంబరు07

శాసనసభ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేతను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా అవమానించారంటూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన స్థానానికి కనీస గౌరవం ఇవ్వకుండా 'ఎవడ్రా', 'స్పీకర్ గాడు' అంటూ ఏకవచనంతో సంబోధించడమే కాకుండా, 'అధికారం ఇచ్చిన వాడు ఎవడ్రా' అంటూ తీవ్ర అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం బీఆర్ఎస్ నేతల అహంకారానికి, దళిత వ్యతిరేక మనస్తత్వానికి అద్దం పడుతోందని మండిపడ్డారు.ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు అత్యంత తీవ్రంగా పరిగణించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అసభ్యకర పదజాలంతో దూషించిన తాతా మధును తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీఎంను కోరారు. మరోవైపు ఈ ఘటనపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌ను అవమానించిన సదరు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..

## ప్లకార్డులు తెస్తే సహించేది లేదని స్పీకర్ వార్నింగ్


**వాడీవేడీ వాతావరణం మధ్య ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు**

**వందేమాతరం పూర్తి చరణాలను ఆలపించిన సభ్యులు**

**22-ఏపై బీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న స్పీకర్**

ట్రై నెట్ న్యూస్,సెప్టెంబరు07

తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు వాడీవేడి వాతావరణం నడుమ ప్రారంభమయ్యాయి. సభ ఆరంభంలో జాతీయ గేయం 'వందేమాతరం' పూర్తి 6 చరణాలను సభ్యులందరూ భక్తిశ్రద్ధలతో ఆలపించారు. అనంతరం స్పీకర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ సభా ప్రాంగణంలోకి ఎవరూ ప్లకార్డులు, నిరసన పత్రాలు తీసుకురావడానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపక్ష సభ్యులు ఎవరైనా ప్లకార్డులు తెస్తే, వాటిని వెంటనే మార్షల్స్‌కు అప్పగించాలని సూచించారు. సభ సమగ్రతను, మర్యాదను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న సెక్షన్ 22-ఏ నిషిద్ధ భూముల వ్యవహారంపై సభలో చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో స్పీకర్ కీలక ప్రకటన చేశారు. శాసనసభా వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశంలో చర్చించిన తర్వాతే 22-ఏ అంశంపై సభలో ఏ విధంగా చర్చ చేపట్టాలనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. నియమావళికి లోబడి ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలు ఇస్తూనే... సభాకార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పీకర్ స్పష్టం చేశారు.



# నూనెముంతల బుచ్చిరాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్,

ట్రై నెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నూనెముంతల బుచ్చిరాములు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్.వీరివెంటా మండల నాయకులు,సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు..



# ఆత్మీయుల మధ్య అత్యంత ఘనంగా డా లక్ష్మీవీర మల్లు జన్మదిన వేడుకలు

ట్రై నెట్ న్యూస్,యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:

సామాజిక కార్యకర్త, రా చెరువు పరిరక్షణ సమితి, అనుశ్రీ, సాయి అనుశ్రీ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మ శాలి సంఘము ముఖ్య సలహా దారులు డా లక్ష్మీవీర మల్లు జన్మదిన వేడుకలు పద్మ శాలి సంఘము పెద్దలు బోడుప్పల్ సీనియర్ నాయకులు యాదవ సంఘము అధ్యక్షులు మాజీ వార్డ్ మెంబర్ తోట కూర రవీందర్ యాదవ్ అనుశ్రీ, సాయి అనుశ్రీ నగర్, మల్లయ్య నగర్,గాయత్రి, సప్తగిరి కాలనీల మిత్రుల సమక్షంలో కేక్ కట్టింగ్, సన్మాన కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.ఈ సందర్భంగా డా లక్ష్మి వీరమల్లు మాట్లాడుతూ అందరి ఆదరాభిమానాలు,సహాయ సహాకారాలు ఉన్నంత వరకు నేను మీ వెంట ఉండి వీలైనంత లో సామాజిక కార్యక్రమంలో ముందుకు వెళదాం అని ముక్యంగా బోడుప్పల్ లోని సుమారుగా అందరు నాయకులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది అనేక కాలనీల మిత్రులు, వివిధ సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రా చెరువు ప్రాంతం మిత్రులు, మీడియా ప్రతినిధులు అందించిన సహాయ సహకారాలు నేను సామాజిక కోణం వైపు ప్రయాణం చేసే అవకాశం అందించిందిచిన మీ అభిమానం నన్ను ఈ విధంగా ముందుకు తీసుకొని వెళ్తుందని చెప్పారు.ఈ కార్యక్రమం నిర్వాంచిన మిత్రులకు,ఫోన్ ద్వారా, మెసేజ్ ద్వారా, స్వయంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా తోట కూర రవీందర్ స్పందిస్తూ డా లక్ష్మీవీర మల్లు నాకు పరిచయం అయి పది సంవత్సరాలు అయింది అప్పటి నుండి ఇప్పటి వరకు తాను సామాజిక పరంగా చేసే కార్యక్రమాలు నేను ఎంతగానో మంత్రాముగ్ధులను చేసాయి. రా చెరువు అభివృద్ధి విషయంలో తాను ఒక ముఖ్య పాత్ర పోషించి నాయకుల, ప్రజా సంఘాల,స్వచ్ఛంద సంస్థల,అధికారుల మన్ననలు పొందారు. రా చెరువు విషయంలో బోడుప్పల్ ప్రజల్లో తాను ఒక ముద్ర వేసుకున్నారు. అది జీవితంలో ఒక మైలు రాయిగా మిగిలింది. ఇప్పుడు అయన పేరు రా చెరువు వీరమల్లు అనే విధంగా తాను అందరిని కలుపుకొని ప్రయాణం సాగించారు. ఇలాంటి వారికి దేవుడు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇంకా సమాజానకి ఎన్నో విధాలా ఉపయోగ పడే విదంగా ఆశీస్సులు ఇవ్వాలని చెప్పారు. పద్మ శాలి సంఘము పెద్దలు మాట్లాడుతూ సంఘానికి వారు అందించే సూచనలు మాకు ఎంతో దైర్యంగా ముందుకు వెళ్లే విదంగా ఉంటాయి అని అభిప్రాయం వ్యక్తం చేసారు. కాలనీల సభ్యులు కూడా ప్రతీ విషయంలో మాకు సూచనలు అందిస్తు మమ్మల్ని భుజం తడుతూ కాలనీల అభివృద్ధి విషయంలో యువత ముందుకు సాగాలి అని అనునిత్యం మాకు చెబుతున్న తీరు మాకు ఎంతగానో సంతృప్తిని ఇచ్చిందని వారు ఆయురారోగ్యాలతో ఉంటూ సామాజిక కోణంలో ముందుకు సాగాలి అని అభిప్రాయం వ్యక్తం చేసారు.



# 'నా చీర లాగేశారు'..

## అసెంబ్లీ గేటు వద్ద సునీతా లక్ష్మారెడ్డి కన్నీరు



- ఘటనపై ఫిర్యాదు చేస్తానన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేతన కాలికి గాయమైందని వెల్లడి
- నల్ల దుస్తులతో అసెంబ్లీకి బీఆర్ఎస్ నేతలు
- నేతలను గేటు వద్ద అడ్డుకున్న సిబ్బంది
- కేటీఆర్, జగదీశ్‌రెడ్డికి గాయాలైనట్లు ఆరోపణ

ట్రై నెట్ న్యూస్,సెప్టెంబరు07

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజే తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నల్ల దుస్తులతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ నేతలను గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తన చీర లాగేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. తన కాలికి కూడా గాయమైందని చెప్పారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేస్తానని తెలిపారు.బీఆర్ఎస్ నేతలు నల్ల షర్టులు, మహిళా నేతలు నల్ల చీరలు ధరించి అసెంబ్లీకి వచ్చారు. అయితే వారికి ప్రవేశం లేదంటూ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే నిరసనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.తన చీర లాగడం బాధ కలిగించిందని సునీతా లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఉన్న మహిళలకే రక్షణ లేకపోతే బయట ఉన్న మహిళలకు వీళ్లు ఏం రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. తన కాలికి గాయమైందని తెలిపారు.తాము అసెంబ్లీకి వస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్న భయంతోనే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు తమకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మరోవైపు అసెంబ్లీ గేటు వద్ద జరిగిన తోపులాటలో కేటీఆర్, జగదీశ్‌రెడ్డికి గాయాలైనట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. దీంతో అసెంబ్లీ ప్రాంగణంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

# జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ క్రైమ్ పార్టనర్స్: మంత్రి సత్యకుమార్



**విజయసాయిరెడ్డి కొత్త పార్టీ యత్నాలపై సత్యకుమార్ విమర్శలు**

**ప్రజాధనాన్ని దోచుకున్న వ్యక్తి ఏ ముఖం పెట్టుకుని పార్టీ పెడుతున్నారని ప్రశ్న**

**జగన్ కేసుల్లో విజయసాయి ఏ-2గా ఉన్నారని వ్యాఖ్య**

ట్రై నెట్ న్యూస్,సెప్టెంబరు07

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు యత్నాలపై ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీ పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, అయితే దశాబ్దాల పాటు ప్రజాధనాన్ని యథేచ్ఛగా దోచుకున్న వ్యక్తి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని పార్టీ పెడుతున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుపతి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత జగన్ అక్రమ ఆస్తుల కేసుల్లో విజయసాయిరెడ్డి ఏ-2గా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు."జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ నేరాలు చేయడంలో పార్టనర్స్" అని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో విచ్చలవిడిగా సాగిన నాసిరకం, అక్రమ మద్యం సరఫరా వల్ల రాష్ట్రంలో ఏకంగా 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది తీవ్ర అనారోగ్య పాలయ్యారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేయడంతో పాటు వేలాది కుటుంబాల నాశనానికి కారణమైన జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ ప్రజల కోర్టులో విచారణ